ఆర్‌బిఐ/2006-07/214

డిబిఒడి. నెం. ఎల్‌ఇజి. బిసి. 49/09-07-005/2006-07

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు,

(ఆర్.ఆర్.బిలను మినహాయించి)

ఆర్యా,

## చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టె ఏర్పాటు సదుపాయం మరియు
## చెక్కుల స్వీకృతికి సంబంధించి రశీదు పొందే సౌకర్యం

మాచే జారీ చేయబడిన ప్రకటన పత్రం డిబిఒడి. నెం. ఎల్ ఇబి. బిసి. 74/09-07-005/2003-04 తేది. ఏప్రిల్ 10, 2004 ద్వారా, చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టెను ఏర్పాటు చేయటం, మరియు నిర్దేశిత వసూలు కౌంటర్లలో చెక్కులను స్వీకరించి, గుర్తింపు పత్రాన్ని జారీ చేసే సదుపాయాలను వినియోగదారులకు కల్పించాలనీ, మరియు ఏ ఒక్క శాఖ కూడా, చెక్కులను కౌంటర్లలో దాఖలు పరచిన ఖాతాదారుకు స్వీకృతికి సంబంధించిన రశీదు ఇవ్వడానికి నిరాకరించ రాదని బ్యాంకులకు సూచనలు జారీ చేయ బడినవి.

2. భారతీయ రిజర్వుబాంక్/ బ్యాంకింగ్ ఆంబుడ్స్‌మెన్ సంస్థలకు, చాలా బ్యాంకుల శాఖలవారు, చెక్కులను కౌంటర్లలో స్వీకృతికై దాఖలు పరచవద్దని, చెక్కుల స్వీకృతికి నిర్దేశించిన పెట్టెలోనే వేయమని వినియోగదారులను ఒత్తిడి చేస్తున్నారనీ, ఫిర్యాదులు అందుతున్నాయి. అందువలన, పై పేర్కొన్న ప్రకటన పత్రంలోని సూచనలను ఖచ్చితంగా అమలు పరచి, చెక్కులను స్వీకృతికి నిర్దేశించిన పెట్టెలోనే వేయవలసిందిగా వినియోగ దారులపై ఒత్తిడిని తేరాదని బ్యాంకులను సూచించటం జరిగింది.

3. ఈ సందర్భంలో, వినియోగదారుకు, చెక్కుల స్వీకృతికై నిర్దేశించిన పెట్టె ఏర్పాటు చేయబడటం, మరియు కౌంటర్లలో దాఖలు చేయడం వంటి సౌకర్యాలను రెండింటినీ కల్పించిన విషయాన్ని తెలియపరచడం వల్ల అతడు స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకోగలడు. **కాబట్టి, బ్యాంకులు చెక్కుల స్వీకృతికై నిర్దేశించిన పెట్టెపైనే ఈ అంశాన్ని గురించిన స్థిరమైన ప్రకటనను చేయాలని బ్యాంకులకు సూచనలను జారీ చేయడం జరిగింది.**

**"వినియోగదారులు కౌంటర్లలో కూడా చెక్కులను స్వీకృతికై దాఖలు చేసి, సంబంధిత గుర్తింపును పే-ఇన్-స్లిప్పులపై పొందవచ్చును."**

పై సందేశం ఇంగ్లీషు, హిందీ, మరియు సంబంధిత రాష్ట్రము యొక్క ప్రాంతీయ భాషలో లిఖించబడాలి.

4.ఈ ప్రకటన పత్రాన్ని అందుకున్నట్లుగా తెలియజేయండి.

మీ విశ్వాస పాత్రుడు

(ప్రశాంత్ శరణ్ )

ఛీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జి